RNI NO.APTEL/2006/18110

ప్రతి అక్షరం... ప్రజల పక్షం....

# ప్రజాగళం

తెలుగు దినపత్రిక

నిజామాబాద్ | సంపుటి : 20 | సంచిక : 287 | పబ్లిషర్ : కొక్కురవికుమార్ | శుక్రవారం 4 - 9 - 2026 | పేజీలు : 4 | వెల : రూ. 1 - 00

### తెలంగాణ సీఈఓ సుదర్శన్‌రెడ్డికి 'సర్' నోటీసులు

**హైదరాబాద్,సెప్టెంబర్,03:**రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ(సర్)లో కీలక పరిణామం చోటుచేసుకుంది. తెలంగాణ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ సి.సుదర్శన్ రెడ్డికి కూడా 'సర్' నోటీసులు వచ్చాయి. 2002- 2026కు ఇంటి పేరు సరిపోలలేదు. నోటీసులను అందుకున్న సీఈవో సుదర్శన్.. ఎన్నికల అధికారులకు వివరాలు ఇవ్వనున్నారు. ఇప్పటికే దాదాపు 93 లక్షల మంది నోటీసులు అందుకున్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా జారీ చేస్తున్న నోటీసులు కొత్త ఆందోళనకు దారి తీస్తున్నాయి. ఎన్యూమరేషన్ ఫారాన్ని అన్ని వివరాలతో భర్తీ చేసినా నోటీసులు రావడంతో చాలామంది అయోమయానికి గురవుతున్నారు.

### టిబెట్‌లో భూకంపం.. వణికిపోయిన ప్రజలు

ఇటీవల టిబెట్, నేపాల్ దేశాల్లో సంభవించిన ఆకస్మిక, భయంకరమైన వరదలు మిగిల్చిన విషాదం మాటల్లో చెప్పలేనిది. అంతటి విషాదం నుంచి ఇంకా తేరుకోకముందే.. టిబెట్ ను మరో భూకంపం వణికించింది. గురువారం రిక్టర్ స్కేలుపై 5.0 తీవ్రతతో శక్తివంతమైన భూకంపం సంభవించింది. ఈ ప్రకంపనల లోతు భూమికి అంతర్భాగంలో 10 కిలోమీటర్లుగా నమోదైనట్లు జర్మన్ రీసెర్చ్ సెంటర్ ఫర్ జియో సైన్సెస్ వెల్లడించింది. నేపాల్ సరిహద్దు సమీపంలోని ఒక పట్టణాన్ని అకస్మాత్తుగా వచ్చిన భారీ వరదలు ముంచెత్తిన వారం రోజుల వ్యవధిలోనే ఈ భూకంపం చోటుచేసుకోవడం గమనార్హం. ఆగస్టు 26న టిబెట్‌లోని హిమానీనదం (గ్లేసియర్) విరిగిపడటంతో చెలరేగిన రాకాసి వరదలు కొండప్రాంత లోయలు, గ్రామాలు, పట్టణాలను పూర్తిగా తుడిచిపెట్టాయి.

# కొండా సురేఖను బర్తరఫ్ చేస్తూ కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయం!

హైదరాబాద్, సెప్టెంబర్ 3: తెలంగాణ రాజకీయాల్లో పెను దుమారం రేపిన కొండా సురేఖ ఎపిసోడ్‌లో కీలక పరిణామం చోటు చేసుకుంది. కొండా సురేఖ రాజీనామా చేస్తారా?.. బర్తరఫ్ చేస్తారా? అంటూ కొనసా గుతున్న ఉత్కంఠకు తెరపడింది. సురేఖను బర్తరఫ్ చేసేందుకు హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి ఆమోద ముద్ర లభించగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. సురేఖను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేస్తూ సిఫారసు లేఖను గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాకు పంపించారు. రాజీనామాకు కొండా సురేఖ అంగీక రించకపోవడంతో ఆమెను తొలగించాలని సీఎం సిఫార్సు చేసినట్లు తెలుస్తోంది. మరోవైపు చిన్నారెడ్డిపై కాంగ్రెస్ ప్రభుత్వం వేటు వేసింది. ప్లానింగ్ కమిషన్ వైస్ ఛైర్మన్ పదవి నుంచి చిన్నారెడ్డిని తొలగిస్తూ నిర్ణయం తీసుకుంది. ప్లానింగ్ కమిషన్ వైస్ ఛైర్‌పర్సన్‌గా గద్వాల విజయలక్ష్మి నియమించింది. మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా నేరెళ్ల శారద, కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్‌పర్సన్‌గా గుండు సుధారాణిని నియమిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక.. కొండా సురేఖ, చిన్నారెడ్డి విషయంలో ఏఐసీసీ తీసుకున్న



నిర్ణయంపై కాంగ్రెస్ క్యాడర్ హర్షం వ్యక్తం చేస్తోంది. పార్టీని, ప్రభుత్వాన్ని బలహీనపరిచే వాళ్ల పట్ల కఠినంగానే ఉండాలని కాంగ్రెస్ కార్యకర్తలు చెబుతున్నారు. పార్టీపై గౌరవం లేనివాళ్లు పార్టీ నుంచి వెళ్లిపోవాలని కాంగ్రెస్ క్యాడర్ చెబుతోంది.

# సోషల్ మీడియాలో జెన్ జీ క్రియాశీలకం.. అందుకు తగ్గట్టుగా సిద్ధమవ్వాలి: సీఎం చంద్రబాబు

అమరావతి, సెప్టెంబర్ 3: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్ష తన కేబినెట్ సమావేశం ముగిసింది. ప్రధానంగా ఎల్‌నినోపైనే కేబినెట్ లో సుదీర్ఘ చర్చ జరిగింది. మైనస్ 52 శాతంలో వర్షాలు పడుతున్నా యని.. తాగునీటికి ప్రాధాన్యం ఇవ్వాలని, సీడ్ బాల్స్‌కు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను కేబినెట్ ఆదేశించింది. పశు గ్రాసంపై దృష్టి పెట్టాలని కోరింది. కరవు పరిస్థితుల నేపథ్యంలో కేంద్రం నుంచి ఏ విధంగా నిధులు రాబట్టాలనే అంశంపైనా మంత్రివర్గంలో చర్చించినట్లు తెలుస్తోంది. వెలిగొండ, పోలవరం ఎడమ కాలువకు నీరు ఇవ్వడంపై ఆనందంగా ఉందని ఈ సందర్భంగా సీఎం అన్నారు. సీఎం కేబినెట్‌లోకి రాగానే అందరూ లేచి నిలబడి చప్పట్లతో అభినంద నలు తెలియజేశారు. మంత్రి నిమ్మల రామానాయుడు, ఇంజినీరింగ్ అధికారులను ముఖ్యమంత్రి అభినందించారు. మంత్రులందరూ ప్రజల లోకి వెళ్లాలని చెప్పారు. 'మనం ఇన్ని పనులు చేస్తున్నాం.. వీటన్నింటినీ ప్రజలకు చెప్పుకోవాలి. కొత్త జనరేషన్ జెన్ జీ అన్ని విషయాలపై అవగాహనతో ఉంది. వాళ్లు సోషల్ మీడియాలో క్రియాశీలకంగా ఉ న్నారు. మనం కూడా అందుకు తగినట్టుగా సిద్ధమవ్వాలి. మనం చేస్తున్న మంచిని జెన్ జీ వద్దకు తీసుకువెళ్లాలి' అని సూచించారు. వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని మంత్రులతో చంద్రబాబు అన్నారు. తప్పుడు, ఫేక్ ప్రచారాలు చేయడంలో వైసీపీ ముందు ఉ



ంటుందని విమర్శించారు. వెలిగొండ, పోలవరం ఎడమ కాలువకు నీటి విడుదలపై కూడా వైసీపీ సిగ్గు లేకుండా దుష్ప్రచారం చేస్తుందని మండిపడ్డారు. ఈ ప్రచారాన్ని తిప్పికొట్టాలన్నారు. రాష్ట్రంలో ఏ ప్రాజెక్ట్ పూర్తైనా అది కూటమి ప్రభుత్వం చేసిందే అని.. ఈ విషయం ప్రజలు కూడా గమనిస్తున్నారని తెలిపారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను కూడా అదుపు చేయాల న్నారు. దీనిపై ఉన్న కేబినెట్ సబ్ కమిటీ ధరలపై జాగ్రత్తగా ఎప్పటిక ప్పుడు గమనించాలని అన్నారు. మంత్రులు పయ్యావుల కేశవ్, నాదెండ్ల మనోహర్, అచ్చెన్నాయుడు ధరల పెరుగుదలపై దృష్టి సారించాలని సీఎం చంద్రబాబు కోరారు.


# ప్లానింగ్ కమిషన్ వైస్ ఛైర్మన్ చిన్నారెడ్డిపై వేటు.. పదవి నుంచి తొలగిస్తూ ప్రభుత్వం ఆదేశాలు..



**హైదరాబాద్,సెప్టెంబర్,03:** తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారిన దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ప్లానింగ్ కమిషన్ వైస్ ఛైర్మన్ చిన్నారెడ్డి ఎపిసోడ్‌కు తెరపడింది. కొండా సురేఖను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలంటూ సిఫారసు లేఖను తెలంగాణ గవర్నర్‌కు పంపిన సీఎంవో.. అదే సమయంలో చిన్నారెడ్డిని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్ష పదవి నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. చిన్నారెడ్డి స్థానంలో ప్లానింగ్ కమిషన్ వైస్ ఛైర్‌పర్సన్‌గా గద్వాల విజయలక్ష్మిని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. రేవంత్ సర్కార్ నిర్ణయంతో ఒక్కసారిగా కాంగ్రెస్ పార్టీలో, తెలంగాణ రాజకీయాల్లో పెద్దఎత్తున చర్చ మొదలైంది. ఈ నిర్ణయంతో పార్టీ క్రమశిక్షణ లైన్ దాటితే ఎవరినీ ఉపేక్షించేది లేదని అగ్రనాయకత్వం స్పష్టం చేసినట్లయింది. కాంగ్రెస్ సీనియర్ నేత, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉ పాధ్యక్షుడు చిన్నారెడ్డి ఆగస్టు 16వ తేదీన వనపర్తి జిల్లా గోపాల్‌పేటలో కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సొంత పార్టీకే చెందిన వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డిపై ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. మేఘారెడ్డి డబ్బులు ఇచ్చి ఎమ్మెల్యే టికెట్ తెచ్చుకున్నారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. వనపర్తి ఎమ్మెల్యే టికెట్ తనకు ఇవ్వాలని రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ చెప్పారని చిన్నారెడ్డి అన్నారు. ఆయన వద్ద డబ్బు లేకపోతే మీరే ఖర్చు పెట్టుకోవాలని ఆదేశించారని పేర్కొన్నారు. అయితే, పార్టీలోని ఎన్నికల కమిటీ డబ్బులకు ఆశపడి తనకు టికెట్ ఇవ్వలేదని ఆరోపించారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన అనంతరం వనపర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్‌ను అవినీతి పార్టీగా మేఘారెడ్డి మార్చారని మండిపడ్డారు. తన పనులకూ ఆయన అడ్డుపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తన కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని.. తన ఓపిక నశిస్తే మరో జీవన్‌రెడ్డిలా మారి తిరగబడతానని చిన్నారెడ్డి హెచ్చరించారు.

# హైదరాబాద్‌లో నకిలీ నోట్ల ముఠా గుట్టురట్టు

**హైదరాబాద్,సెప్టెంబర్,03:**నిరక్షరాస్యులైన ముగ్గురు వ్యక్తులు బతుకుదెరువు కోసం గిగ్ వర్కర్లుగా మారారు. స్మార్ట్‌ఫోన్‌లో రీల్స్ చూసి నకిలీ నోట్ల తయారీ విధానం తెలుసుకున్నారు. ఇన్‌స్టాగ్రామ్‌లో దొరికిన ఫోన్ నంబర్‌లో సంప్రదించి ముడిసరుకు, ఉపకరణాలు పొందారు. వాటర్ మార్కు కోసం ర్యాపింగ్ కవర్లను నైపుణ్యంతో కత్తిరించి వాడారు. ఇలా రూపొందిన నకిలీ నోట్లను రాత్రి వేళల్లో వైన్, పాన్‌షాపుల వద్ద మారిపడి చేస్తూ శంషాబాద్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులకు చిక్కారు. కేసు వివరాలను బుధవారం రాజేంద్రనగర్‌లోని కార్యాలయంలో అదనపు డీసీపీ కేఎస్ రావు వెల్లడించారు. నల్లగొండ జిల్లా వాడిపట్ల చింతల్ తండాకు చెందిన సమీప బంధువులు రమావత్ రాము అలియాస్ మహమ్మద్, రమావత్ మోతిలాల్ గిగ్ వర్కర్లు కాగా, రమావత్ గాంధీ ఆటోడ్రైవర్. బతుకుతెరువు కోసం నగరానికి వలస




వచ్చి బాలాపూర్‌లో నివసిస్తున్నారు. ఈ త్రయం తేలిగ్గా డబ్బు సంపాదించడానికి అనువైన మార్గాలను అన్వేషించింది.

# మంత్రి కొండా సురేఖను బర్తరఫ్ చేయడం దారుణం

## మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్..

నారాయణపేట : తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ బర్తరఫ్ అంశంపై బీఆర్ఎస్ మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ స్పందించారు. కొండా సురేఖను బర్తరఫ్ చేయడం అన్యాయమని అన్నారు. పార్టీ అంతర్గత విషయమైనా ఓ బీసీ మహిళా మంత్రిని పదవి నుంచి తొలగించడం దారుణమన్నారు. నారాయణపేట జిల్లా కోస్గిలో కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనకు నిరసనగా మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి నేతృత్వంలో 'బీఆర్ఎస్ రైతు గర్జన' నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి శ్రీనివాస్ గౌడ్‌తో పాటు మాజీ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరయ్యారు. ఈ సంద ర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. ఎంతోమంది రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు మాట్లాడారని, కానీ ఓ బీసీ మహిళపై మాత్రమే చర్యలు తీసుకోవడం ఏంటని ఆయన ప్రశ్నించారు. బీసీ మహిళ కాబట్టే మంత్రి పదవి నుంచి తొలగించారని శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. అనేక మంది పార్టీ లైన్ దాటినా వారిపై చర్యలు లేవన్నారు. కొంతమంది మంత్రులకు ఒక న్యాయం.. సురేఖకు



మరో న్యాయమా? అంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. అనేక మంది మంత్రులపై అవినీతి, కమీషన్లు తీసుకుంటున్నారనే ఆరోపణలు వచ్చాయని, వారిపై చర్యలు లేవని మండిపడ్డారు. బీసీలను ఇప్పటికే కాంగ్రెస్ అనేక రకాలుగా మోసం చేసిందని, సురేఖ పట్ల కాంగ్రెస్ కక్షపూరితంగా వ్యవహరించిందని ఆయన ధ్వజమెత్తారు.

# ఉమ్మడి మెదక్ జిల్లాపై సీఎం రేవంత్ పగబట్టారు: హరీశ్ రావు

మెదక్, సెప్టెంబర్ 3: జిల్లాలోని నర్సాపూర్ నియోజకవర్గంలో మాజీ మంత్రి హరీశ్ రావు పర్యటించారు. ఈ సందర్భంగా రెడ్డిపల్లి, మంతూరు గ్రామ శివారులో ఆగిపోయిన కాళేశ్వరం కాలువ పనులను మాజీ మంత్రి పరిశీలించారు. అక్కడే సెల్ఫీ దిగి సీఎం రేవంత్ రెడ్డికి పంపించారు. అనంతరం హరీశ్ మాట్లాడుతూ.. ఉమ్మడి మెదక్ జిల్లాపై సీఎం రేవంత్ పగబట్టారని విమర్శించారు. ఈ ప్రభుత్వానికి పనులు చేయడం చేతకాదని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పోగానే మూడేళ్ల నుంచి కాళేశ్వరం కాలువ పనులు నిలిచిపోయాయని అన్నారు. మల్లన్నసాగర్ నుంచి 17 కిలో మీటర్ల టన్నెల్ పనులు దీ=హా హయాంలోనే 85 శాతం పూర్తి అయ్యాయని హరీశ్ చెప్పారు. కాళేశ్వరం 18, 19 ప్యాకేజీలతో సింగూరు ప్రాజెక్టు నింపుకోవడానికి ఆనాడు కేసీఆర్ ఆలోచన చేసి ఈ నిర్ణయం తీసుకున్నారని వివరించారు. ఈ నీటిని నిజాం సాగర్‌కు కూడా తీసుకెళ్లేలా ప్లాన్ చేశారని తెలిపారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కాళేశ్వరం కాలువను గజం కూడా తవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో కాంగ్రెస్ ప్రభుత్వం చెరువులు, కుంటలు, చెక్ డ్యామ్‌లను కట్టలేదని విమర్శించారు. ఉమ్మడి మెదక్ జిల్లాకు కాంగ్రెస్ పార్టీ తీవ్ర అన్యాయం చేస్తోందని మాజీ మంత్రి అన్నారు. 5 లక్షల ఎకరాలకు నీరు అందించే సంగమేశ్వర బసవేశ్వర పనులను నిలిపివేశారని అన్నారు. హల్దీ ప్రాజెక్టు, ఘనపురం ఆనకట్ట ఎత్తు పెంపు పనులను ఆపేశారని తెలిపారు. దుబ్బాకలో లిఫ్ట్ ఇరిగేషన్ పనులను 80 శాతం దీ=హా హయాంలో చేయగా కేవలం 20 శాతం పనులు కూడా ఇంకా పూర్తికాలేదన్నారు.



కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్, రంగనాయక సాగర్ డెడ్ స్టోరేజీలకు చేరాయని అన్నారు. 50 కోట్ల రూపాయల నిధులు ఇస్తే 50 వేల ఎకరాలకు నీళ్లు ఇవ్వొచ్చని.. కానీ ఒక్క రూపాయి ఇవ్వడానికి కూడా ఈ ప్రభుత్వానికి మనసు రావట్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆగిపోయిన కాళేశ్వరం పనుల దగ్గర నుంచి సెల్ఫీ తీసి సీఎం రేవంత్ రెడ్డికి పంపించానని.. వెయ్యి రోజుల పాలనలో ఏమేం పనులు ఆగిపోయాయో అవన్నీ సీఎంకి పంపిస్తామని హరీశ్ తెలిపారు. తక్షణమే కాళేశ్వరం కాలువల పనులకు నిధులు విడుదల చేయాలని.. రేవంత్ రెడ్డి కళ్లు తెరిచి సం గమేశ్వర బసవేశ్వర, ఘనపురం ఆనకట్ట ఎత్తు పనులు ప్రారంభించాలని మాజీ మంత్రి హరీశ్ రావు డిమాండ్ చేశారు.

# కొండా సురేఖ విషయంలో హైకమాండ్ నిర్ణయమే ఫైనల్: ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



హైదరాబాద్, సెప్టెంబర్ 03: తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అంశంలో పార్టీ హైకమాండ్ నిర్ణయమే ఫైనల్ అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. ఆమె విషయంలో పార్టీ హైకమాండ్ వద్ద పూర్తి సమాచారం ఉందని అన్నారు. గురువారం హైదరాబాద్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి కేబినెట్ విస్తరణలో ఎవరికీ చోటు ఉంటుందనేది పార్టీ హైకమాండ్ చూసుకుంటుందని తెలిపారు. హైకమాండ్ నిర్ణయానికి అందరూ కట్టుబడి ఉండాలని పార్టీ నేతలతోపాటు శ్రేణులకు ఆయన సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు పోరాటం చేసిన కార్యకర్తలకు న్యాయం జరగాలని ఈ సందర్భంగా పార్టీ అధిష్ఠానానికి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. కొండా సురేఖ జన్మదినం సందర్భంగా వరంగల్ జిల్లాలోని గీసుకొండలో ఆమె జన్మదిన వేడుకలు నిర్వహించా రు. ఈ వేడుకలకు ఆమె కుమార్తె సుస్మిత పటేల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిపై ఆమె తీవ్ర వ్యాఖ్య లు చేశారు. అవి వైరల్ అయ్యాయి. కొండ సురేఖ కుమార్తె వ్యాఖ్య లపై పార్టీలో విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో కొండా సురేఖకు పార్టీ నోటీసులు జారీ చేసింది. పార్టీ క్రమశిక్షణ కమిటీ కూడా స్పందించింది.

# అభిషేక్ బెనర్జీ కార్యాలయంపై దుండగుల దాడి!

**కోల్‌కతా,సెప్టెంబర్,03:**కార్యాలయంపై దుండగులు దాడి చేశారు. గురువారం తెల్లవారుజామున మాస్కులు, హెల్మెట్లు ధరించిన దుండగులు కార్యాలయంలోకి ప్రవేశించి నానా రభసా సృష్టించారు. వస్తువులను చెల్లాచెదురుగా పడేసి, అద్దాలను పగలగొట్టారు. కొన్నింటి వస్తువులను తమ వెంట తీసుకెళ్లిపోయారు. ఇందుకు సంబంధించిన వీడియోను అభిషేక్ బెనర్జీ షేర్ చేశారు. ఈ దాడి వెనుక బీజేపీ ఉందని ఆయన ఆరోపించారు. ఈ ఘటనపై పశ్చిమబెంగాల్ గవర్నర్, హోం మంత్రి అమిత్ షా చర్యలు తీసుకుంటారా? అని ప్రశ్నించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సువేందు అధికారి తనపై బెదిరింపులకు దిగుతున్నారని ఎంపీ అభిషేక్ బెనర్జీ ఆరోపించారు. టీఎంసీ పార్టీని, తనను చూసి సీఎం భయపడుతున్నారని అన్నారు. 'రాష్ట్రంలోని ప్రతిపక్షం హింసాత్మ ఘటనలు, దాడులు, బెదిరింపులు గురవుతుంటే సీఎంకు అధికారంలో కొనసాగే నైతిక హక్కు లేనట్టే అని తేల్చి చెప్పారు. ఇందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనను తాము ఎన్నటికీ మర్చిపోబోమని కూడా చెప్పారు. ఈ దాడిపై టీఎంసీ ఐటీ సెల్ ఇంచార్జ్ ఉపాసన చౌదరి స్పందించారు. బీజేపీతో సంబంధంతో ఉన్న వారే ఈ దాడికి పాల్పడ్డారని ఆరోపించారు.



తెల్లవారుజామున 3.30 గంటలకు నిందితులు కార్యాలయానికి వచ్చి అక్కడి సెక్యూరిటీ గార్డులపై దాడి చేశారని అన్నారు.

# సంపాదకీయం

## ప్రఖ్యాత శాస్త్రవేత్త ఆల్బర్ట్ ఐన్‌స్టీన్..

జర్మనీలోని ఉల్మ్ అనే ప్రాంతంలోనే ఒక యూదు కుటుంబంలో హెర్మన్–పౌలిన్ దంపతులకు 14 మార్చి 1879 రోజు ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ జన్మించారు. చిన్నతనంలో మాట్లాడడమే కష్టంగా ఉండేది. కుటుంబం పలు ప్రాంతాలకు మారిన తర్వాత పావియా నగరంలో స్థిరపడ్డాడు. చిన్నతనంలో మతపరమైన వ్యక్తిగా మారిన తర్వాత పిల్లల సైన్స్ సీరీస్ పుస్తకాలను చదవడంతో మత విశ్వాసాలకు విరుద్ధంగా శాస్త్రీయ కోణంలో ఆలోచించడం మొదలు పెట్టాడు. 1880లో మునిచ్‌కు ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ కుటుంబం మారిన తర్వాత అక్కడే ప్రాథమిక పాఠశాల విద్య చదివారు. సిట్జర్‌లాండ్‌లో మాధ్యమిక విద్య, జురిచ్‌లో పాలిటెక్నిక్ పూర్తి చేసాడు. 1905లో జురిచ్ యూనివర్సిటీ నుంచి పి హెచ్‌డి పట్టా అందుకున్నారు. జురిచ్/బెర్న్/చార్లెస్/హంబోల్ట్/లైడెన్/ఆక్స్‌ఫర్డ్ లాంటి పలు యూనివర్సిటీల్లో ప్రొఫెసర్‌గా పని చేస్తూ పరిశోధనలు కొనసాగిస్తూ 1916లో "సాధారణ సాపేక్షత సిద్ధాంతాన్ని" ప్రతిపాదించారు. స్విస్, జర్మన్, అమెరికా పౌరసత్వాలు కలిగిన ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ చేసిన పరిశోధనా ఫలితాల ఆధారంగా 1921లో భౌతికశాస్త్రంలో నోబెల్ బహుమతి పొందారు. ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ ఒక శరణార్థిగా ఇతర శరణార్థుల చేయూతను ఇచ్చారు. జాత్యహంకారాని వ్యతిరేకంగా గళం ఎత్తిన ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ చిన్నతనంలో ఆలస్యంగా మాట్లాడడం ప్రారంభించారు. ప్రసిద్ధ ఆవిష్కరణలు చేస్తూనే పేటెంట్స్ క్లర్క్‌గా పని చేశారు. మానవత్వ సంక్షోభాల బారినపడిన అభాగ్యుల జీవితాల్లో వెలుగులు నింపడానికి "ఐఆర్‌సి (ఇంటర్నెషనల్ రిలీఫ్ అసోసియేషన్)"ను స్థాపించి ప్రపంచ శాంతి స్థాపనకు పునాదులు వేశారు. జర్మనీకి చెందిన ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ భౌతికశాస్త్రంలో ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్తగా "సాధారణ సాపేక్షత సిద్ధాంతాన్ని (జనరల్ థియరీ ఆఫ్ రిలెటివిటీ)" ప్రతిపాదించడంతో పాటు "ద్రవ్యరాశి–శక్తి తుల్యతానియమాన్ని (మాస్ ఎనర్జీ ఈక్వివలెన్స్)" లేదా అందించారు. ఒక తత్వశాస్త్రవేత్తగా కూడా ప్రభావవంతమైన కృషి చేశారు. క్వాంటం థియరీ పరిణామ క్రమంలో అతి ముఖ్యమైన "ఫోటో ఎలెక్ట్రిక్ ఎఫెక్ట్"ను కనిపెట్టి 1916లో నోబెల్ బహుమతిని పొందారు. స్టాటిస్టికల్ మెకానిక్స్, క్వాంటం థియరీ, పార్టికల్ థియరీ, అణువుల చలనాల గూర్చి లోతైన అధ్యయనాలు చేశారు. హిట్లర్ అధికారంలోకి వచ్చాక జర్మనీ వదిలి అమెరికాలోకి బెర్లిన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్‌లో ఆచార్యులుగా పని చేసారు. సాధారణ సాపేక్షత సిద్ధాంతంతో పాటు ప్రత్యేక సాపేక్షత సిద్ధాంతం, బ్రౌనియన్ మోషన్ సిద్ధాంతం, ఐన్‌స్టీన్ ఫీల్డ్ సమీకరణం, కాస్మలాజికల్ సిద్ధాంతం, బోస్–ఐన్‌స్టీన్ గణాంకాలు, బోస్–ఐన్‌స్టీన్ కండెన్సేట్, గురుత్వాకర్షణ తరంగం, ఏకీకృత క్షేత్ర సిద్ధాంతం, ఈపిఆర్ పారడాక్స్, సమిష్టి వివరణ లాంటి పలు అంశాలను కనుగొన్నారు. తన జీవితకాలంలో 300లకు పైగా శాస్త్రీయ పరిశోధనా వ్యాసాలు, 150కి పైగా ఇతర వ్యాసాలను వివిధ అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురించి ప్రపంచ భౌతిక శాస్త్రవేత్తలకు దారి దీపంగా నిలిచారు. 2014లో ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ పరిశోధనలకు చెందిన 30,000 శాస్త్రీయ పత్రాలను విడుదల చేయడం కూడా జరగడం మహా అద్భుతం. ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ శాస్త్ర పరిజ్ఞానానికి మెచ్చిన అంతర్జాతీయ పౌర శాస్త్ర సమాజం నోబెల్ బహుమతితో పాటు మాక్స్ ప్లాంక్ మెడల్, 20వ శతాబ్దపు ప్రముఖ వ్యక్తి, బర్నార్డ్ మెడల్, మాట్యూచి మెడల్, కోప్లీ మెడల్, రాయల్ ఆస్ట్రనామికల్ సొసైటీ బంగారు పతకం లాంటి అనేక పురస్కారాలను పొందారు. ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ ఒక నోబెల్ బహుమతి గ్రహీత మాత్రమే కాదని, ఆయన ఒక ప్రపంచ శాంతి దూతగా నిలిచాడని ఆయన సుసంపన్న జీవితం వివరిస్తున్నది. మితిమీరిన జాతీయతావాదం ఒక శిశు వ్యాధి లాంటిదని, దానితో ప్రమాదమని ప్రచారం చేశారు. జర్మనీకి చెందిన ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ భౌతికశాస్త్రంలో ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్తగా "సాధారణ సాపేక్షత సిద్ధాంతాన్ని (జనరల్ థియరీ ఆఫ్ రిలెటివిటీ)" ప్రతిపాదించడంతో పాటు "ద్రవ్యరాశి–శక్తి తుల్యతానియమాన్ని (మాస్ ఎనర్జీ ఈక్వివలెన్స్)" లేదా "ఇ = ఎం2 సమీకరణం" అందించారు. ఒక తత్వశాస్త్రవేత్తగా కూడా ప్రభావవంతమైన కృషి చేశారు. క్వాంటం థియరీ పరిణామ క్రమంలో అతి ముఖ్యమైన "ఫోటో ఎలెక్ట్రిక్ ఎఫెక్ట్"ను కనిపెట్టి 1916లో నోబెల్ బహుమతిని పొందారు. స్టాటిస్టికల్ మెకానిక్స్, క్వాంటం థియరీ, పార్టికల్ థియరీ, అణువుల చలనాల గూర్చి లోతైన అధ్యయనాలు చేశారు. హిట్లర్ అధికారంలోకి వచ్చాక జర్మనీ వదిలి అమెరికాలోకి బెర్లిన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్‌లో ఆచార్యులుగా పని చేసారు. సాధారణ సాపేక్షత సిద్ధాంతంతో పాటు ప్రత్యేక సాపేక్షత సిద్ధాంతం, బ్రౌనియన్ మోషన్ సిద్ధాంతం, ఐన్‌స్టీన్ ఫీల్డ్ సమీకరణం, కాస్మలాజికల్ సిద్ధాంతం, బోస్–ఐన్‌స్టీన్ గణాంకాలు, బోస్–ఐన్‌స్టీన్ కండెన్సేట్, గురుత్వాకర్షణ తరంగం, ఏకీకృత క్షేత్ర సిద్ధాంతం, ఈపిఆర్ పారడాక్స్, సమిష్టి వివరణ లాంటి పలు అంశాలను కనుగొన్నారు. తన జీవితకాలంలో 300లకు పైగా శాస్త్రీయ పరిశోధనా వ్యాసాలు, 150కి పైగా ఇతర వ్యాసాలను వివిధ అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురించి ప్రపంచ భౌతిక శాస్త్రవేత్తలకు దారి దీపంగా నిలిచారు. అణుశక్తి, ఆయుధాల అవసరం లేదని ప్రపంచ శాంతి పాఠాలను ప్రచారం చేసిన ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ ఆధునిక భావాలు నేటి తరం పౌరులకు దారి దీపాలుగా నిలుస్తున్నాయని గమనించారు. ఐన్‌స్టీన్ అద్భుత మేథస్సు నేటి డిజిటల్–ఏఐ యుగానికి కూడా పునాదిగా మారిందని చెప్పడంలో అతిశయోక్తి లేదు. ఆయన శాస్త్రీయ ఆవిష్కరణలను ఆకళింపు చేసుకుంటూ ముందుకు సాగాలని నేటి యువతను కోరుకుందాం.


**పబ్లిషర్ : కొక్కు రవికుమార్**

# ఆత్మవిశ్వాసంతోనే పరీక్షల్లో విజయం



ప్రతి విద్యార్థి విద్యా ప్రయాణంలో పదవ తరగతి బోర్డు పరీక్షలు అత్యంత కీలకమైన దశగా భావించబడతాయి. విద్యార్థి భవిష్యత్ విద్యా దిశను నిర్దేశించే ఈ పరీక్షలు కేవలం మార్కుల పోటీ మాత్రమే కాకుండా క్రమశిక్షణ, సమయ పాలన, మానసిక స్థైర్యం, శ్రద్ధ వంటి విలువలను కూడా పరీక్షిస్తాయి. ఈ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించాలంటే కేవలం చదువు మాత్రమే సరిపోదు. చదువు విధానం, సమయ నిర్వహణ, ప్రశ్నలకు సమాధానాలు రాయడంలో సరైన పద్ధతి, పరీక్ష అనంతరం సమాధానాలను పరిశీలించుకునే అలవాటు వంటి అంశాలు కూడా సమానంగా అవసరం. పరీక్షల సమయంలో చాలా మంది విద్యార్థులు ఆందోళన, భయం, ఒత్తిడి వంటి భావోద్వేగాలకు లోనవుతుంటారు. అయితే పరీక్షలను భయపడాల్సిన అవసరం లేదు. సరైన ప్రణాళికతో, క్రమబద్ధమైన చదువుతో, సమయపాలనతో ముందుకు సాగితే పరీక్షలు సులభంగా ఎదుర్కోవచ్చు. విద్యార్థులు ముందుగా పరీక్షలను ఒక బాధ్యతగా కాకుండా ఒక అవకాశంగా చూడాలి. తమ సామర్థ్యాన్ని నిరూపించుకునే వేదికగా భావిస్తే భయం తగ్గి ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. పరీక్షలకు ముందు పునశ్చరణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలి. పాఠ్యాంశాన్ని మొదటిసారి చదవడం ఒక దశ అయితే, దాన్ని మళ్లీ మళ్లీ పునశ్చరణ చేయడం ద్వారానే అది మనసులో స్థిరపడుతుంది. ముఖ్యమైన సూత్రాలు, నిర్వచనాలు, గణిత సమీకరణాలు, తేదీలు, చారిత్రక సంఘటనలు వంటి అంశాలను చిన్న నోట్ల రూపంలో రాసుకొని తరచుగా చదవడం చాలా ఉపయోగకరం. దీనివల్ల పరీక్షల సమయంలో త్వరగా గుర్తు చేసుకునే అవకాశం ఉంటుంది. పరీక్షల సమయంలో సమయ నిర్వహణ అత్యంత కీలకమైన అంశం. ప్రశ్నాపత్రం చేతికి వచ్చిన వెంటనే తొందరపడి రాయడం ప్రారంభించకుండా మొదట కొన్ని నిమిషాలు తీసుకొని మొత్తం ప్రశ్నా పత్రాన్ని పూర్తిగా చదవాలి. అందులోని ప్రశ్నల స్వభావం, మార్కుల విభజన, ఎంపిక ప్రశ్నలు వంటి అంశాలను అర్థం చేసుకోవాలి. తదనంతరం ఏ ప్రశ్నకు ఎంత సమయం కేటాయించాలో ముందుగానే నిర్ణయించు కోవాలి. సాధారణంగా ఎక్కువ మార్కులున్న ప్రశ్నలకు కొంత ఎక్కువ సమయం కేటాయించాలి. అయితే ఒక్క ప్రశ్నపైనే ఎక్కువ సమయం ఖర్చు చేయకుండా సమతౌల్యం పాటించడం అవసరం. విద్యార్థులు ముందుగా బాగా తెలిసిన ప్రశ్నలతో సమాధానాలు రాయడం ప్రారంభిస్తే ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. మొదటి కొన్ని సమాధానాలు సులభంగా రాయగలిగితే మిగిలిన ప్రశ్నలకు సమాధానాలు రాయడంలో కూడా ఉత్సాహం పెరుగుతుంది. తెలియని ప్రశ్నలపై ఎక్కువగా ఆలోచిస్తూ సమయాన్ని వృథా చేయకుండా, తాత్కాలికంగా వదిలి తరువాత ప్రయత్నించడం ఉత్తమం. సమాధానాలను రాయడంలో స్పష్టత, క్రమబద్ధత, సరళత ఎంతో ముఖ్యమైనవి. పరీక్షా పత్రాన్ని మూల్యాంకనం చేసే ఉపాధ్యాయులు సమాధానాలను సులభంగా అర్థం చేసుకునే విధంగా రాయాలి. అర్థం కాని రీతిలో పొడవుగా రాయడం కన్నా సూటిగా, స్పష్టంగా, పాయింట్ల రూపంలో రాయడం ఉత్తమం. ముఖ్యమైన పదాలను అండర్లైన్ చేయడం, ఉపశీర్షికలుగా విభజించడం, అవసరమైన చోట చార్టులు లేదా చిత్రాలు గీయడం ద్వారా సమాధానాన్ని మరింత స్పష్టంగా చేయవచ్చు. అక్షరాల స్పష్టత కూడా మంచి మార్కులు పొందడంలో కీలక పాత్ర పోషిస్తుంది. కొంతమంది విద్యార్థులు త్వరగా రాయాలనే ఆలోచనతో అక్షరాలను గందరగోళంగా రాస్తారు. దీనివల్ల పరీక్షా పత్రాన్ని చదవడం మూల్యాంకనాధికారులకు కష్టమవుతుంది. అందువల్ల వేగం మరియు స్పష్టత మధ్య సమతౌల్యం పాటించాలి. ప్రతి పదం చదవడానికి సులభంగా ఉండేలా రాయడం మంచిది. గణిత శాస్త్రం మరియు విజ్ఞాన శాస్త్రాల వంటి విషయాల్లో ప్రతి దశను స్పష్టంగా చూపించడం చాలా ముఖ్యమైనది. కేవలం తుది సమాధానం రాయడం మాత్రమే సరిపోదు. సమస్యను పరిష్కరించే ప్రతి దశను క్రమపద్ధతిలో చూపిస్తే పూర్తి మార్కులు పొందే అవకాశం ఉంటుంది. అదే విధంగా విజ్ఞాన శాస్త్రంలో అవసరమైన చిత్రాలు, లేబుల్స్ సరిగా గీయడం కూడా మంచి మార్కులకు దోహదపడుతుంది. సమాధాన పత్రంలో తప్పులను తగ్గించడానికి విద్యార్థులు చివరి కొన్ని నిమిషాలను తప్పనిసరిగా సరి చూసుకోవడానికి కేటాయించాలి. తొందరలో రాసినప్పుడు కొన్ని చిన్న తప్పులు జరగడం సహజం. సంఖ్యలలో పొరపాట్లు, పదాల తప్పులు, ప్రశ్న నంబర్లలో గందరగోళం వంటి లోపాలు ఉండే అవకాశం ఉంటుంది. పరీక్ష సమయం ముగిసే ముందు సమాధాన పత్రాన్ని పూర్తిగా పరిశీలిస్తే ఈ తప్పులను సరిచేసుకునే అవకాశం ఉంటుంది. పరీక్షల సమయంలో మానసిక ప్రశాంతత కూడా అత్యంత అవసరం. ఒత్తిడిని తగ్గించడానికి విద్యార్థులు సరైన నిద్ర, సమతుల్య ఆహారం తీసుకోవాలి. అయితే ఒక్క ప్రశ్నపైనే ఎక్కువ సమయం ఖర్చు చేయకుండా సమతౌల్యం పాటించడం అవసరం. విద్యార్థులు ముందుగా బాగా తెలిసిన ప్రశ్నలతో సమాధానాలు రాయడం ప్రారంభిస్తే ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. మొదటి కొన్ని సమాధానాలు సులభంగా రాయగలిగితే మిగిలిన ప్రశ్నలకు సమాధానాలు రాయడంలో కూడా ఉత్సాహం పెరుగుతుంది. తెలియని ప్రశ్నలపై ఎక్కువగా ఆలోచిస్తూ సమయాన్ని వృథా చేయకుండా, తాత్కాలికంగా వదిలి తరువాత ప్రయత్నించడం ఉత్తమం. సమాధానాలను రాయడంలో స్పష్టత, క్రమబద్ధత, సరళత ఎంతో ముఖ్యమైనవి. పరీక్షా పత్రాన్ని మూల్యాంకనం చేసే ఉపాధ్యాయులు సమాధానాలను సులభంగా అర్థం చేసుకునే విధంగా రాయాలి. అర్థం కాని రీతిలో పొడవుగా రాయడం కన్నా సూటిగా, స్పష్టంగా, పాయింట్ల రూపంలో రాయడం ఉత్తమం. రాత్రి పొద్దుపోయే వరకు చదివి అలసటకు గురికావడం కన్నా, క్రమబద్ధమైన విశ్రాంతి తీసుకోవడం ఉత్తమం. ఆరోగ్యకరమైన శరీరంలోనే చురుకైన మనస్సు ఉంటుంది అనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. పరీక్షల ముందు రోజు కొత్త పాఠాలను చదవడం కన్నా ఇప్పటికే చదివిన విషయాలను పునశ్చరణ చేయడం మంచిది. కొత్త విషయాలను చదవడం వల్ల గందరగోళం పెరిగే అవకాశం ఉంటుంది. అందువల్ల ఇప్పటికే నేర్చుకున్న అంశాలను మళ్లీ ఒకసారి గుర్తు చేసుకోవడం ద్వారా ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. పరీక్షా కేంద్రానికి సమయానికి ముందుగానే చేరుకోవడం కూడా చాలా ముఖ్యమైన అంశం. ఆలస్యంగా రావడం వల్ల తొందర, ఆందోళన పెరుగుతుంది. పరీక్ష ప్రారంభానికి కనీసం అరగంట ముందే కేంద్రానికి చేరుకుంటే మనస్సు ప్రశాంతంగా ఉంటుంది. అవసరమైన హాల్ టికెట్, పెన్నులు, పెన్సిళ్లు, గణక యంత్రం (అనుమతి ఉన్నపక్షంలో) వంటి వస్తువులను ముందుగానే సిద్ధం చేసుకోవాలి. ఇతర విద్యార్థులతో పోల్చుకోవడం కూడా అనవసరమైన ఒత్తిడిని పెంచుతుంది. ప్రతి విద్యార్థికి తనకు తానుగా చదివే విధానం ఉంటుంది. ఇతరులు ఎంత చదివారనే విషయంపై ఆలోచించకుండా తాము ఎంత సమర్థంగా సిద్ధమయ్యామనే విషయంపై దృష్టి పెట్టాలి. ఆత్మవిశ్వాసం, పట్టుదల ఉంటే ఏ పరీక్షనైనా విజయవంతంగా ఎదుర్కోవచ్చు. తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల పాత్ర కూడా ఇక్కడ ముఖ్యమైనది. వారు విద్యార్థులపై అనవసర ఒత్తిడి లేకుండా ప్రోత్సహించాలి. విద్యార్థుల్లో నమ్మకం పెంచే విధంగా మాట్లాడాలి. పరీక్షలు జీవితంలో ఒక దశ మాత్రమే కానీ అంతిమ గమ్యం కాదని వారికి తెలియజేయాలి. మొత్తానికి పదవ తరగతి బోర్డు పరీక్షలు విద్యార్థి జీవితంలో ఒక ముఖ్యమైన మైలురాయి. సరైన ప్రణాళిక, సమయపాలన, పునశ్చరణ, సమాధానాల స్పష్టత, మానసిక ప్రశాంతత వంటి అంశాలను పాటిస్తే మంచి ఫలితాలు సాధించడం కష్టం కాదు. క్రమశిక్షణతో చదివి, ఆత్మవిశ్వాసంతో పరీక్షలను ఎదుర్కొంటే విజయ ద్వారం విద్యార్థుల ముందు తప్పకుండా తెరుచు కుంటుంది. ఈ దశలో సాధించిన విజయమే వారి భవిష్యత్ విద్యా ప్రయాణానికి బలమైన పునాది అవుతుంది.

# కెమెరాతో చరిత్రను చెక్కినవాడు!



'తాజ్ మహల్ నిర్మాణానికి రాళ్ళెత్తిన కూలీలెవ్వరు?' అన్నాడు శ్రీశ్రీ. ఈ వాక్యాన్ని చూశారో లేదో కానీ తాజ్ మహల్ నేపథ్యంలో రఘురాయ్ తీసిన ఎన్నో ఛాయాచిత్రాలు అదే భావాన్ని చెబుతాయి. 'ఛాయాచిత్రం ఒక కవిత చెప్పాలి, ఓ కథ వినిపించాలి, వీక్షకుడు దాని లోతులు కనుగొనేందుకు ఓ యోగిలా తదాత్మయంగా నిలబడిపోవాలి' అని చెప్పే ఆయన బొమ్మలన్నీ మనందరి జీవితాలకు ప్రతిబింబాలు ఉంటాయి. 'ఛాయాచిత్రం కేవలం నిశ్చల దృశ్యం కాదు, అది ఆ చిత్ర సందర్భాన్ని, ప్రకృతి అనుభూతిని, అంతరంగ శక్తిని వ్యక్తపరచాలి' అని ఆయనే మరో చోట అన్నారు. ఫిలిం కెమెరాతో పనిచేసిన రోజుల్లో తాను కోరుకున్న తీరులో ఆబ్జెక్ట్ ను కాప్చర్ చేసేందుకు గంటలు, రోజులు వేచి చూశానంటారు. దేశం గర్వించదగ్గ ఫోటోగ్రాఫర్, ఫోటో జర్నలిస్టు అయిన రఘురాయ్ ఏప్రిల్ 26 న ఢిల్లీలో కన్నుమూశారు. 23 వ ఏట పట్టుకున్న కెమెరాతో 60 ఏళ్ల ఆయన ప్రయాణం ఆ రోజుతో ముగిసింది.

రఘురాయ్ తన ఛాయాచిత్రాల కోసం పేరున్నవారికన్నా సామాన్యులనే ఎక్కువగా ఎంచుకున్నారు. ఫోటో చెప్పే విషయం ముఖ్యం కానీ ఫోటోలో ఉన్న వ్యక్తి కాదని ఆయన ఉద్దేశ్యం. రఘురాయ్ ఫౌండేషన్ లో ప్రదర్శనకు ఉంచిన చిత్రాలను చూస్తే ఆయన ప్రాధాన్యతలేమిటో అర్థమౌతాయి. భారతదేశంలోని మనుషులు, ప్రకృతి, చారిత్రక కట్టడాలు, పండుగలు, మేళాలు అన్ని 360 డిగ్రీల్లో ఆయన ఫోటోల్లో కనిపిస్తాయి. శ్రమజీవుల చెమట పనులు, కష్టజీవుల నివాసాలు, ముదిమి వయసు ముఖ రేఖల్లో దాగున్న జీవితానుభవాలు ఆయన ఫోటోల్లో దగ్గరగా చూడవచ్చు.

ఒక ఫోటో ఫ్రెమ్ లో ఏముండాలి, దాని నేపథ్యం ఎలా జత కావాలి, ఆ రెంటి మేళవింపుతో ఏం చెప్పాలి అనే కోణంలోనే రఘురాయ్ ఛాయాచిత్రాలు ఉంటాయి. 1942 లో పంజాబ్ ప్రావెన్సీ లోని ఓ గ్రామంలో పుట్టిన రఘురాయ్ సివిల్ ఇంజనీరింగ్ చేశారు. ఫొటోగ్రఫీ పై ఇష్టంతో 1966 లో స్టేట్స్ మన్ పత్రికలో ఫోటో జర్నలిస్టుగా చేరారు. 1967 లో ఆనాటి ప్రధాని ఇందిరా గాంధీ టేబుల్ చుట్టూ గుమిగూడిన కాంగ్రెస్ నాయకుల ఫోటో సంచలనం సృష్టించింది. ఇందిర ఒక్కరే కూర్చొనగా మిగతా అందరు నిలబడడం ఆ ఫోటోలోని విశేషం. పదేళ్లు స్టేట్స్ మన్ లో పని చేసి తర్వాత ఫ్రీలాన్సర్ గా మారారు. బంగ్లాదేశ్ శరణార్థుల దుస్థితిపై 1972 లో ఆయన తీసిన చిత్రాలు చాలా పత్రికల్లో ప్రముఖంగా చోటు చేసుకున్నాయి. ఆ తర్వాత పారిస్ లో వాటి ప్రదర్శన జరిగింది. ఆ చిత్రాల్లో రాయ్ చూపిన ప్రతిభ కారణంగా ఆయనకు 1977 లో 'మాగ్నమ్ ఫోటోస్' లో సభ్యత్వం లభించింది. ప్రపంచ స్థాయి ఫోటోగ్రాఫర్ల కూడలి అది. 1974 లో ఇందిరాగాంధీ జీవితంలో ఓ రోజు పేరిట దినమంతా ఆమెను ఫోటోలు తీస్తూ గడిపారు. తర్వాత అది పుస్తకంగా వచ్చింది. 1982 నుండి పదేళ్ళపాటు ఆయన ఇండియా టుడే లో ఫోటోగ్రఫీ విభాగానికి డైరెక్టర్ గా ఉన్నారు. 1984 లో సంభవించిన భూపాల్ గ్యాస్ లీక్ విషాదాన్ని ఆయన ఫోటోల్లో బంధించారు. విషవాయువు పీల్చి మరణించిన పసివాడి ఫోటో ఆ దుర్ఘటనకు అద్దంగా నిలుస్తుంది. మట్టిలో కప్పిపుచ్చిన ఆ పసివాడి ముఖంలో కళ్లు తెరిచి ఉండడం అందరిని కలచివేస్తుంది. ఆ ప్రాణం లేని చూపులో వేల ప్రశ్నలు కనిపిస్తాయి.

భారతీయ జీవన గతులను పట్టుకొన్న ఆయన ఫోటో వ్యాసాలు టైమ్, లైఫ్, న్యూయార్క్‌టైమ్స్, ది ఇండిపెండెంట్ లాంటి విదేశీ పత్రికల్లో కూడా వచ్చాయి. 1990 –97 దాకా వరల్డ్ ప్రెస్ ఫోటో పోటీకి జ్యూరీ మెంబర్ గా ఉన్నారు. 1972 లో ఆయనకు పద్మశ్రీ లభించింది. 1992 లో అమెరికా ఆయన్ని ఫోటోగ్రాఫర్ ఆఫ్ ది ఇయర్ గా ఎంపిక చేసింది. 1997 భారత సమాచార మంత్రిత్వ శాఖ ఆయనకు జీవిత సాఫల్య పురస్కారం అందించింది.

స్విట్జర్లాండ్, యు ఎస్ ఏ, ఫిన్ లాండ్, ఇటలీ, చెక్ రిపబ్లిక్, నెదర్లాండ్స్ తదితర దేశాల్లో ఆయన ఫోటోల ప్రదర్శన ఏర్పాటైంది.

ఆ రెంటి మేళవింపుతో ఏం చెప్పాలి అనే కోణంలోనే రఘురాయ్ ఛాయాచిత్రాలు ఉంటాయి. 1942 లో పంజాబ్ ప్రావెన్సీ లోని ఓ గ్రామంలో పుట్టిన రఘురాయ్ సివిల్ ఇంజనీరింగ్ చేశారు. ఫొటోగ్రఫీ పై ఇష్టంతో 1966 లో స్టేట్స్ మన్ పత్రికలో ఫోటో జర్నలిస్టుగా చేరారు. 1967 లో ఆనాటి ప్రధాని ఇందిరా గాంధీ టేబుల్ చుట్టూ గుమిగూడిన కాంగ్రెస్ నాయకుల ఫోటో సంచలనం సృష్టించింది. ఇందిర ఒక్కరే కూర్చొనగా మిగతా అందరు నిలబడడం ఆ ఫోటోలోని విశేషం. పదేళ్లు స్టేట్స్ మన్ లో పని చేసి తర్వాత ఫ్రీలాన్సర్ గా మారారు. బంగ్లాదేశ్ శరణార్థుల దుస్థితిపై 1972 లో ఆయన తీసిన చిత్రాలు చాలా పత్రికల్లో ప్రముఖంగా చోటు చేసుకున్నాయి. ఆ తర్వాత పారిస్ లో వాటి ప్రదర్శన జరిగింది. ఆ చిత్రాల్లో రాయ్ చూపిన ప్రతిభ కారణంగా ఆయనకు 1977 లో 'మాగ్నమ్ ఫోటోస్' లో సభ్యత్వం లభించింది. రఘురాయ్ : ఇండియా రిఫ్లెక్షన్స్ ఇన్ కలర్, రఘు రాయ్ : ఇండియా రిఫ్లెక్షన్స్ ఇన్ బ్లాక్ అండ్ వైట్ అనే వాటితో పాటు 50 కి పైగా ఆయన పుస్తకాలు వచ్చాయి.

కదలని కెమెరాతో కదిలించే చిత్రాలను సృష్టించిన రఘురాయ్ భారతీయ ఆత్మను ప్రపంచానికి చాటి చెప్పారు. తన కళ తన దేశానికే పరిమితమని నొక్కి చెప్పిన ఆయన మరే దేశంలోనూ ఫోటోలు తీయలేదు. పలుసార్లు హైదరాబాద్ ను సందర్శించిన ఆయన మూసీ ప్రాంతపు జీవనాలపై ఎన్నో ఫోటోలు తీశారు. హైదరాబాద్ చారిత్రక సంపద అంటే ఆయనకెంతో ఇష్టం. రఘు రాయ్ అరుదైన ప్రపంచ స్థాయి ఛాయా చిత్రకారుడే కాకుండా గొప్ప మానవతావాది.

# వెయ్యి రోజుల నయవంచన పాలనను ప్రజల్లో ఎండగడతాం

## - రైతు భరోసా, రైతు బీమా, ఉచిత విద్యుత్‌ను నిర్వీర్యం చేస్తున్నారు.
## - రెండవ రోజు నిరసన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల...

**నిజామాబాద్ సెప్టెంబర్ 03: ( ప్రజా గళం ప్రతినిధి )**కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ను ప్రజలలో ఎండగడతామని నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా వెల్లడించారు.ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి, అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని కాంగ్రెస్ ప్రభుత్వశీ వెయ్యి రోజుల నయవంచన పాలనను ప్రజల్లో ఎండగడతామని మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల నయవంచన పాలనలో జరిగిన మోసాలను ప్రజల్లో ఎండగట్టాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్ లో గురువారం నిర్వహించిన రెండవ రోజు నిరసన కార్యక్రమంలో గణేష్ బిగాల మాట్లాడారు.22 ఏ నిషేధిత జాబితాతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఉన్నాయని- రాష్ట్రంలో ప్రజల ఆస్తులకు, భూములకు రక్షణ లేకుండా పోయిందని గణేష్ బిగాల మండిపడ్డారు- ముఖ్యంగా 22ఏ నిషేధిత జాబితాలో ప్రైవేట్ భూములు చేరడం వల్ల రైతులు, భూ యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.ప్రభుత్వ భూములను రక్షించేందుకు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోర్టులు సూచిస్తున్న సందర్భంలో, అధికారుల వైఫల్యాల కారణంగా ప్రైవేట్ భూములు 22ఏలో చేరితే దాని బాధ్యత ఎవరిదని ప్రశ్నించారు.మంత్రి హోదాలో ఉన్న వ్యక్తులు సైతం తమ ఇళ్లు, భూములు 22ఏ జాబితాలో చేరాయని చెబుతున్నారంటే రాష్ట్రంలో భూ రికార్డుల పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చని అన్నారు. తాను సుమారు 25 సంవత్సరాల క్రితం నిర్మించుకున్న గృహం కూడా 22ఏ జాబితాలో ఉన్నట్లు ప్రముఖ పత్రికల్లో వచ్చిన వార్తలను ఈ సందర్భంగా ప్రస్తావించారు.అధికారుల తప్పిదాలకు ప్రజలను బాధ్యులను చేసి, ఇప్పుడు వారు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి కల్పించడం సరికాదన్నారు. తమ భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించుకోవడానికి దరఖాస్తులు చేసుకుని, అధికారుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు.బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో రైతుల సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేసిందని గణేష్ బిగాల గుర్తు చేశారు.రైతులకు పెట్టుబడి సాయం,ఉచిత విద్యుత్ ,రైతు బీమా ,రైతు భరోసా ,యంత్ర లక్ష్మి ద్వారా వ్యవసాయ యంత్రాల అందజేతవంటి కార్యక్రమాల ద్వారా రైతులకు అండగా నిలిచిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదని అన్నారు.తెలంగాణ రైతాంగాన్ని బలోపేతం చేసింది కేసీఆర్ ప్రభుత్వం అనికరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో కూడా దేశానికి అన్నం పెట్టే స్థాయికి తెలంగాణ రైతాంగాన్ని కేసీఆర్ ప్రభుత్వం తీసుకెళ్లిందని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అందాల్సిన రైతు భరోసా, రైతు బీమా, ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ పథకాల అమలులో నిర్లక్ష్యం చేస్తూ, ఎరువుల విషయంలో కూడా రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు.రాష్ట్రంలో హైడ్రా పేరుతో కూల్చివేతల భయాన్ని సృష్టిస్తూ ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నారని,కంటేశ్వర్ ఆలయ భూముల విషయంలో ఏం



జరుగుతోంది? అసైన్మెంట్ భూముల పరిస్థితి ఏమిటి? గూపన్‌పల్లిలోని వక్ఫ్ భూములను 22ఏలో ఎందుకు చేర్చలేదు? ఏ ఉద్దేశం తో చేర్చలేదు అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు .రక్షించాల్సిన భూములను వదిలిపెట్టి, సామాన్య ప్రజలు ఎన్నో ఏళ్లుగా అనుభవిస్తున్న ప్రైవేట్ భూములను 22ఏలో చేర్చడం వెనుక ఉద్దేశం ఏమిటో ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.భూమి అనేది సామాన్య ప్రజల జీవితకాల సంపాదన అని, అలాంటి ఆస్తులపై ప్రభుత్వం స్పష్టత లేకుండా వ్యవహరించడం వల్ల వేలాది కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని అన్నారు.బీఆర్ఎస్ పార్టీ ఎక్కడ ఉంది?" అని ప్రశ్నించే వారికి ఈరోజు ధర్నా కార్యక్రమానికి వచ్చిన ప్రజలు, నాయకులు, కార్యకర్తలను చూస్తే సమాధానం తెలుస్తుందని గణేష్ బిగాల అన్నారు. 22ఏ నిషేధిత జాబితా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించి, ప్రైవేట్ భూముల యజమానులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ దండు నీతూ కిరణ్ శేఖర్,నగర అధ్యక్షులు సిర్ప రాజు,మాజీ నూడ చైర్మెన్ ప్రభాకర్ రెడ్డి,సత్య ప్రకాష్,సుజిత్ సింగ్,నవీద్ ఇక్బాల్,అబ్దుల్ మతీన్,జగత్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బోధన్ లో గణేష్ ఉత్సవాలను శాంతియుత వాతావర ణంలో నిర్వహించాలి....

## - సర్పంచ్ లు,కౌన్సిలర్స్,గణేష్ మండపాల నిర్వాహకులు,శాంతి కమిటీ సభ్యులు పోలీసులకు సహకరించాలి... -నిజామాబాద్ పోలీస్ కమిష నర్ సాయి చైతన్య వెల్లడి...

**బోధన్ ప్రతినిధి,సెప్టెంబర్ 2:(ప్రజా గళం)**గణేష్ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని,ఇందుకు సర్పంచ్ లు,కౌన్సిలర్ లు,గణేష్ మండపాల నిర్వాహకులు,శాంతి కమిటీ సభ్యులు,పోలీసులకు సహకరించాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య కోరారు.బోధన్ లో గణేష్ చవితి పండుగను పురస్కరించుకొని నిజామా బాద్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో గురువారం శాంతి కమిటీ సమావేశం బోధన్ లయన్స్ క్లబ్ ఆడిటోరియంలో నిర్వహించారు.ఈ సమావేశానికి నిజామాబా ద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య,హాజరై గణేష్ ఉత్సవాల నిర్వహణ,భద్రతా ఏర్పాట్లు,శాంతిభద్రత లు,ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై శాంతి కమి టీ సభ్యులు,గణేష్ ఉత్సవాల నిర్వాహకులతో సమీక్షిం చారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడు తూ..గణేష్ ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సం ఘటనలకు తావులేకుండా ప్రశాంతమైన,సోదరభావం తో కూడిన శాంతియుత వాతావరణంలో నిర్వహించు కోవాలని సూచించారు.పండుగ అనేది ప్రజలందరినీ ఐక్యం చేసే కార్యక్రమమని,ప్రతి ఒక్కరూ పరస్పరం సహకరించుకుంటూ మత సామరస్యాన్ని కాపాడాలని కోరారు.గణేష్ మండపాల నిర్వాహకులు ముందస్తుగా పోలీసుల అనుమతులు తీసుకోవడంతో పాటు,పోలీస్ శాఖ సూచించిన నిబంధనలను తప్పనిసరిగా పాటిం చాలని కమిషనర్ తెలిపారు.మండపాల వద్ద భద్రతా ప్రమాణాలు పాటిస్తూ విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌లు, అగ్ని ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.మండపాల వద్దకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్, పార్కింగ్,జనసందోహం నియంత్రణకు నిర్వాహకులు ప్రత్యేకంగా సహకరించాలని కోరారు.మండపాల వద్ద డీజేలు,సౌండ్ సిస్టమ్‌ల వినియోగంలో ప్రభుత్వం నిర్దే శించిన శబ్ద పరిమితులు , సమయ నిబంధనలు పాటించాలని స్పష్టం చేశారు.గణేష్ నిమజ్జన కార్యక్ర మం సందర్భంగా కూడా నిర్వాహకులు పోలీస్ శాఖతో సమన్వయం చేసుకొని ముందుగా నిర్ణయించిన మార్గా లు,సమయాలను పాటించాలని సూచించారు.నిమజ్జ న ఊరేగింపులో పాల్గొనే వారు ఎలాంటి రెచ్చగొట్టే నినాదాలు,వివాదాస్పద చర్యలకు పాల్పడకుండా సం యమనం పాటించాలని తెలిపారు.సోషల్ మీడియా లో వచ్చే తప్పుడు ప్రచారాలు,వదంతులను నమ్మవ ద్దని,ఏదైనా అనుమానాస్పద సమాచారం లేదా సమ స్య ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందిం చాలని కమిషనర్ సూచించారు.ఉత్సవాల సమయం లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు.ప్రజల భద్రతే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని,గణేష్ ఉత్సవా లు అలాగే నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా,సురక్షి తంగా,విజయవంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని అవసరమైన భద్రతా చర్యలు చేపడుతుం దని పోలీస్ కమిషనర్ తెలిపారు.ఈ సందర్భంగాశాంతి కమిటీ సభ్యులు,గణేష్ మండపాల నిర్వాహకులు, ప్రజలు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించి మత సామరస్యాన్ని,శాంతిభద్రతలను కాపాడుతూ గణేష్ ఉ త్సవాలను విజయవంతం చేయాలని పోలీస్ కమి షనర్



ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బోధన్ ఏసిపి. పి.శ్రీనివాస్,ఏసీపి ట్రాఫిక్ మస్తాన్ అలీ,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి,బోధన్ ఎస్.హెచ్.ఓ వెంకటనారా యణ,బోధన్ రూరల్ సీఐ విజయ్ బాబు,రుద్రూర్ సిఐ కృష్ణ,రిజర్వ్ ఇన్స్పెక్టర్ యాదగిరి,కోటగిరి ఎస్ఐ. శ్రీనివాస్,రెంజల్ ఎస్ఐ.గంగాధర్,ఎడపల్లి ఎస్ఐ.ఎం. రామ,వర్ని ఎస్ఐ.వంశీకృష్ణ రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మ న్ ఇలియాస్,మున్సిపల్ కౌన్సిలర్లు,సర్పంచులు,సార్వ జనిక్ గణేష్ మండలి సభ్యులు,గణేష్ మండలి నిర్వా హకులు,ఆర్గనైజర్లు వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకు సీసీ కెమెరాల పాత్ర కీలకం

## - పెగడపల్లి లో సీసీ కెమెరాలు ప్రారంభించిన పోలీస్ కమిషనర్ సాయి చైతన్య
## - సైబర్ నేరాలు,డ్రగ్స్ నియంత్రణ లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**నిజామాబాద్ క్రైమ్ సెప్టెంబర్ 3 (ప్రజాగళం)**నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర ఎంతో కీలకమని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య వెల్లడించారు. ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానమని ఆయన అన్నారు.గురువారం బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెగడపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయలో మన ఊరు మన భద్రత మన బాధ్యత కార్యక్రమంలో భాగంగా 15 సీసీ కెమెరాలను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ప్రారంభించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడము ఎంతో సంతోషమని , ఒక్క సీసీ కెమెరా అనేది 100 మంది పోలీసులతో సమానమని , సీసీ కెమెరాల ద్వారా గ్రామంలో జరిగే అనుమానాస్పద కార్యకలాపాలను సులభంగా గుర్తించి తక్షణ చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందన్నారు.సాంకేతిక పరిజ్ఞానం వినియోగంతో పోలీసింగ్‌ను మరింత సమర్థవంతంగా నిర్వహించవచ్చని , నేరాల నివారణలో సీసీ కెమెరాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు. అలాగే ట్రాఫిక్ నియంత్రణలో కూడా ఈ కెమెరాలు పోలీసులకు సహాయపడతాయని వివరించారు. ప్రజలు తమ ప్రాంతాల్లో భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని , పోలీస్ శాఖకు సహకరించాలని కమిషనర్ సూచించారు. పోలీస్ శాఖ చేపడుతున్న కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాలకు ప్రజలు ముందుకు వచ్చి భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు వారి భద్రత కోసం సీసీ కెమెరా లను పెట్టాలని చెప్పారు. ఇది వారి భాద్యత గా తీసుకోవాలి. దుకాణాల యజమానులు తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. పెగడపల్లి గ్రామంలో 15 కెమెరాలు పెట్టి సహకరించిన శాలిమర్ హచరీస్ ను పోలీస్ కమీషనర్ అభినందించారు.ఈ సందర్భంగా పెగడపల్లి గ్రామాలలో డ్రగ్స్ నివారణ , సైబర్ నేరాల పట్ల అవగాహన , రోడ్డు ప్రమాదాలను నివారణ కోసం అన్నీ రకాల జాగ్రత్త లు తీసుకోవాలని సూచించారు. 2025 సంవత్సరంలో నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదం లో 340 మంది చనిపోగా అందులో 200 మంది గ్రామస్థాయిలో జరిగిన రోడ్డు ప్రమాదాల వలన మరణించడం జరిగిందని



తెలిపారు.తదుపరి విద్యార్థినిలు గ్రామంలో గల మహిళలు, డ్వాక్రా గ్రూపు మహిళలతో వారి యొక్క బాగోగుల గురించి చర్చించి విద్యార్థులు ఎలాంటి ఆకర్షణలకు గురికాకుండా ఇంట్లో తల్లిదండ్రులకు అన్ని రకాలుగా సహకరిస్తూ విద్యను చక్కగా అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బోధన్ ఎ.సి.పి. శ్రీనివాస్ , బోధన్ రూరల్ సీఐ విజయ్ బాబు , రూరల్ ఎస్.ఐ రాజశేఖర్ , గ్రామ సర్పంచ్ రచన సుదర్శన్ షాలిమార్ ఆచరిస్ మేనేజర్ ఇమ్రాన్ ముళ్ళ , గ్రామ వైస్ ప్రెసిడెంట్ పోతు రెడ్డి , ఉపసర్పంచ్ ఎండి షబ్బీర్ , విలేజ్ కమిటీ ప్రెసిడెంట్ సాయిబాబు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ల నిరసన దీక్షను విజయవంతం చేయాలి

## - రెడ్డి సంఘాల ఐక్యవేదిక
## - స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కరుణాకర్ రెడ్డి పిలుపు

**నిజామాబాద్ సిటీ సెప్టెంబర్ 3 (ప్రజాగళం )** కార్పొరేషన్ కు వెయ్యి కోట్ల నిధి తో పాటు వెంటనే పాలకవర్గం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 8వ తేదీన రెడ్ల నిరసన దీక్ష చేపట్టనున్నట్లు కరుణాకర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు గురువారం నిరసన దీక్షకు సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. వేలాదిమందితో...ఇందిరాపార్క్ హైదరాబాద్ లో జరుగబోయే " రెడ్ల నిరసన దీక్ష " కు ప్రతి రెడ్డి కుటుంబం నుండి పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా రెడ్డి సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లవెల్లి కరుణాకర్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం మాటిచ్చి మరచిపోయిన రాష్ట్ర ప్రభుత్వానికి మరోసారి గుర్తు చేయడానికే ఈ దీక్ష చేపట్టినట్లు వెల్లడించారు.స్వాతంత్రం వచ్చి ఇప్పటివరకు కూడా పేరుకు రెడ్డి ముఖ్యమంత్రి ఉన్నంత మాత్రాన మా సామాజిక వర్గానికి కావచ్చు, అగ్రవర్ణ పేదలకు కావచ్చు ఒరిగిందేమీ లేదని ఆవేదన వ్యక్తం చేశారు.మా సామాజిక వర్గంలోని పేద రెడ్లకు కావచ్చు, అగ్రవర్ణాల



పేదల కావచ్చు న్యాయం జరగాలంటే రెడ్డి సామాజిక వర్గం ముఖ్యమంత్రి కాకుండా బీసీ సామాజిక వర్గానికి చెందినవారు ఎస్సి సామాజిక వర్గానికి చెందిన వారు కావచ్చు ముఖ్యమంత్రిగా చేయాలని మేము ఈ సందర్భంగా మా అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తున్నామన్నారు. ఈ మార్పు వల్ల మా పేద రెడ్లకు, అగ్రవర్ణ పేదలకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.రెడ్డి కార్పొరేషన్ తో పాటు రైతు భీమా పథకం కొనసాగించాలని డిమాండ్ చేశారు.. ఈ డబ్ల్యూఎస్ పదిశాతం రిజర్వేషన్ ను అన్ని ప్రభుత్వ విభాగాల్లో పూర్తి స్థాయిలో అమలు చేయాలని, మన... మన పిల్లల భవిష్యత్ కోసమే చేస్తున్న దీక్ష కు మీ యొక్క జిల్లాలోని ప్రతి గ్రామంలో ఉన్న ప్రతి రెడ్డి కుటుంబం నుండి ఒకరు రావాలని కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో గాదరీ సంజీవరెడ్డి, సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, రమేష్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత.... రూరల్ ఎస్ఐ రాజశేఖర్ వెల్లడి....



**బోధన్ ప్రతినిధి,సెప్టెంబర్ 3:(ప్రజా గళం)**బోధన్ నియోజకవర్గం సాలూర మండలం మందర్న సరిహద్దులోని మంజీర నది తీరం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను బోధన్ రూరల్ ఎస్ఐ రాజశేఖర్ బుధవారం రాత్రి పట్టుకున్నారు. రూరల్ ఎస్ఐ తెలిపిన వివరాలు ప్రకా రం..మందార్న సరిహద్దులోని మంజీర నది తీరం నుండి అనుమతి లేకుండా ఇసుకతో వెళ్తున్న ట్రాక్టర్ ను పోలీసులు పట్టుకున్నారు.ఈ సందర్భంగా ఇసుక ట్రాక్టర్ ను స్వాధీనం చేసుకుని బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ట్రాక్టర్ ను పట్టుకుని నిబంధ నల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

## శ్రీ విద్యానికేతన్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**ఆర్మూర్ సెప్టెంబర్ 03 (ప్రజాగళం )**ఆర్మూర్ పట్టణం పెర్కిట్ లోని శ్రీ విద్యానికేతన్ పాఠశాల, శ్రీకృష్ణాష్టమి , ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధాదేవి వేషధారణలో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.విద్యార్థులు శ్రీకృష్ణుడి బాల్య; లీలలు, సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనల తో అలరించారు.అనంతరం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులు తమ గురువులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ,కరస్పాండెంట్ కార్తిక్ నరహరి, మాట్లాడుతూ, విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంపొందించడంతో పాటు, గురువుల పట్ల గౌరవం మరియు కృతజ్ఞతా భావాన్ని పెంపొందించడమే ఈ వేడుకల ఉద్దేశ్యమని తెలిపారు .కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బైక్‌ను తప్పించబోయి షాపులోకి దూసుకెళ్లిన కారు... పలువురికి గాయాలు....



**బోధన్ ప్రతినిధి,సెప్టెంబర్ 3: (ప్రజా గళం)**బోధన్ పట్టణంలోని అంబేద్కర్ కాలనీ చౌరస్తా వద్ద గురువారం రోడ్డు ప్రమాదం జరిగింది.బండారుపల్లి గ్రామం వైపు నుంచి వస్తున్న ఓ బైక్‌ను తప్పించబో యిన టిఎస్ 15 ఎఫ్ఎల్ 013 నంబర్ గల కారు అదుపుతప్పి రోడ్డుపక్కన ఉన్న మంగళ్ షాపులోకి దూసుకెళ్లింది.కారు వేగంగా షాపులోకి దూసుకెళ్లడంతో వాహనం ముందు భాగం తీవ్రంగా దెబ్బతిని నుజ్జునుజ్జ యింది.ప్రమాద సమయంలో కారులో ఉన్న వ్యక్తులకు గాయాలు కావడంతో వెంటనే వారిని చికిత్స నిమిత్తం బోధన్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.ప్రమాదం జరిగి న వెంటనే స్థానికులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకోవ డంతో కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని ప్రమా దానికి గల కారణాలను సేకరిస్తున్నారు.బైక్‌ను తప్పించే క్రమంలోనే కారు అదుపుతప్పిం దా,లేక ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా అనే విషయంపై పోలీసులు విచారణ చేపట్టారు. ప్రమాదా నికి సంబంధించిన పూర్తి వివరాలు,గాయపడిన వారి పరిస్థితి తెలియాల్సి ఉంది.

## బోధన్ బైపాస్ రోడ్డులో రోడ్డు ప్రమాదం , సంఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీస్ కమిషనర్.....



**బోధన్ ప్రతినిధి,సెప్టెంబర్ 3: (ప్రజా గళం)**బోధన్ పట్టణంలోని బైపాస్ రోడ్డులోగల అంబేద్కర్ చౌరస్తా వద్ద గురువారం ద్విచక్ర వాహనాన్ని కారు "ఢీ"కొన్న ఘటన చోటుచేసుకుంది.సమాచారం అందుకున్న వెంటనే నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య,సంఘటన స్థలానికి చేరుకుని ప్రమా దానికి గల కారణాలు,పరిస్థితులను పరిశీలించారు.ప్రమాద స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించి,ట్రాఫిక్ నియంత్ర ణ,ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత పోలీసు అధికారులకు సూచనలు చేశారు. రహదారిపై వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కమి షనర్ ఆదేశించారు.సిపి వెంట బోధన్ ఎసిపి.శ్రీనివాస్, బోధన్ రూరల్ సీఐ విజయ్ బాబు,బోధన్ మున్సిపల్ వైస్ చైర్మన్ ఇలియాస్ తదితరులు ఉన్నారు.

# ఈ నెల 5, 6,12, 13 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు



**నిజామాబాద్, సెప్టెంబర్ 3 ( ప్రజాగళం ప్రతినిధి)** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో భాగంగా ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ నెల 5, 6, 12, 13 తేదీలలో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల పరిధిలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం (స్పెషల్ క్యాంపెయిన్) నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. మొదటి విడతగా 5, 6 తేదీలలో, రెండవ విడతగా 12, 13వ తేదీలలో స్పెషల్ క్యాంపెయిన్ కొనసాగుతుందన్నారు. ప్రత్యేక ఓటరు నమోదు సందర్భంగా ప్రతి బూత్ లెవల్ అధికారి (దీూా) తమకు కేటాయించిన నిర్దేశిత ప్రదేశంలో అందుబాటులో ఉంటారని అన్నారు. ఓటర్లకు అవసరమైన ఫారం-6, ఫారం-7, ఫారం-8లతో పాటు ముసాయిదా ఓటరు జాబితాను అందుబాటులో ఉంచడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవాల్సిన వారు ఫారం-6 ద్వారా, ఓటరు జాబితాలోని పేర్ల తొలగింపు లేదా అభ్యంతరాలకు ఫారం-7 ద్వారా, ఓటరు వివరాల్లో మార్పులు, సవరణలు, చిరునామా మార్పు వంటి వాటికి ఫారం-8 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో సంబంధిత బూత్ లెవల్ అధికారులతో పాటు బూత్ లెవల్ ఏజెంట్లు కూడా అందుబాటులో ఉండాలని, ముసాయిదా ఓటరు జాబితాను ఓటర్లు పరిశీలించేందుకు సహకరించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఓటరు జాబితాలో తమ పేరు ఉందో లేదో పరిశీలించుకోవడంతో పాటు, అవసరమైన సవరణలు, మార్పులు లేదా కొత్తగా ఓటరు నమోదు కోసం స్పెషల్ క్యాంపెయిన్ రోజుల్లో తమ సమీప పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# మంగల్ పాడ్ గ్రామంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ....

## - ఓటరు జాబితాలో లోపాలను పరిశీలించి సరి చేసిన అధికారులు...



**ఎడపల్లి,సెప్టెంబర్ 3:** (ప్రజా గళం)ఎడపల్లి మండలంలోని గ్రామాలలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా మంగల్ పాడ్ గ్రామ పంచాయతీలో స్థానిక సర్పంచ్ చేపూర్ వీణ శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన,రెన్యూ మండల ఇన్స్ స్పెక్టర్(ఆర్ఐ)రాజు ఆధ్వర్యంలో గురువారం గ్రామసభ నిర్వహించారు.ఈ సభలో ముసాయిదా ఓటరు జాబి తాలో నమోదైన ఓటర్ల పేర్లను బీఎల్ వోలు పరిశీలించారు.ఓటర్లకు జారీ చేసిన నోటీసుల ఆధారంగా ఓట రు లిస్టులో వారి పేర్లు ఇతరతర లోపాలను సరి చూశా రు.నోటీసులు అందుకున్న ఓటర్లు గ్రామ సభకు హాజరై, తమ వద్ద ఉన్న సంబంధిత ధ్రువపత్రాలను అధికారు లకు అందిం చారు.పేరు, వయస్సు,తండ్రి,తల్లి,పేరు, చిరునామా తదితర వివరాల్లో తేడాలను వాటిని బిఎల్ఓలు,అధికారులు సరిచేశారు.ఓటర్ల యొక్క జాబితాలోని నమోదు ప్రక్రియలో పొరపాట్లను క్షుణ్ణంగా పరిశీలించి వాటిని సరి చేయడం జరిగింది అని,ఈ అవకాశాన్ని ఓటర్లు సద్వినియోగం చేసుకున్నారని ఆర్ఐ రాజు తెలిపారు.అవసరమైన ఆధారాలను పరిశీలించిన అనంతరం అధికారులు తదుపరి చర్యలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చేపూర్ వీణ శ్రీనివాస్ గౌడ్,జిపిఓ లు సంజీవ్,నవీన్, బిఎల్ఓ బండ కళ్యాణి,పద్మ,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లిల్లీపుట్ పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు




**ఆర్మూర్ సెప్టెంబర్ 03 (ప్రజాగళం )**ఆర్మూర్ పట్టణంలోని లిల్లీపుట్ పాఠశాలలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి పండుగను వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారులందరూ గోపికలు, కృష్ణుడి వేషంలో అందర్నీ ఎంతగానో అలరించారు. ప్రాంగణంలో పండగ వాతావరణం ఏర్పడింది. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ రామకృష్ణ, మాట్లాడుతూ, కృష్ణుడి జన్మదిన సందర్భంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు జరుపుతా మని అన్నారు.ధర్మం మంచి నడవడికను నేర్పుతుందని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల కరెస్పాండెంట్ రామకృష్ణ, ప్రిన్సిపాల్ దాసు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ?

# కేబినెట్ భేటీకి పవన్ డుమ్మా...రీజన్ అదేనా?



**విజయవాడ,** : అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రిమండలి సమావేశానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మరోసారి డుమ్మా కొట్టారు. ఇంత వరకు వేర్వేరు కారణాలు చెబుతూ వచ్చారు. ఇప్పుడు మాత్రం మంగళగిరిలోనే ఉన్నప్పటికీ ఆయన భేటీకి హాజరుకాకపోవడంపై రకరకాల ప్రచారాలు జరుగుతున్నాయి. ఇలా మంత్రివర్గ సమావేశాలకు పవన్ గైర్హాజరు కాకపోవడం ఇదే మొదటిసారి కాదు. గతంలో ఇలాంటివి జరిగాయి. అయితే అప్పట్లో ఇటు ప్రభుత్వం అటు జనసేన ఏవోవో కారణాలు చెబుతూ వచ్చింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో ఏం జరుగుతోందన్న చర్చ తీవ్రంగా సాగుతోంది. బహిరంగ సభల్లో కూటమి ప్రభుత్వం 15 ఏళ్లు ఉండాలంటూ ప్రసంగాలు చేస్తున్న నాయకులు నాలుగు గోడల మధ్య మాత్రం ఒకరంటే ఒకరికి పడటం లేదని ప్రచారం జరుగుతోంది. ఈ మధ్య కాలంలో ప్రారంభోత్సవాల్లో తన ఫొటో కనిపించకుండా చేస్తున్నారంటూ పవన్ నవ్వూ చెబుతున్న ఓ వీడియో బాగా వైరల్ అయింది. ఆ మధ్య ప్రశ్న రావణ్ కేసు విషయంలో కూడా పవన్ అలిగారని కూడా ప్రచారం జరిగింది. మొదటి నుంచి ఇలాంటి ప్రచారాలు చాలానే వచ్చాయి. కానీ వాటని కొట్టిపారేస్తూ మేమంతా ఒకటిగానే ఉన్నామంటూ నేతలు బహిరంగ సభల్లో చెప్పుకుంటూ వచ్చారు. కానీ ఇప్పుడు జరుగుతున్న పరిణామాలు మాత్రం తేడాగానే ఉన్నాయి. ప్రతి వారం ఏదో విషయంపై మంత్రివర్గ సమావేశం జరుగుతూనే ఉంది. అయితే వ్యక్తిగత పనులు, శాఖాపరమైన టూర్‌లలో ఉన్న వారు మాత్రం తాము మంత్రివర్గ సమావేశానికి హాజరుకాలేకపోతున్నామనే సమాచారం ముఖ్యమంత్రికి అందజేస్తారు. గతంలో జరిగి సమావేశాలకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హాజరుకాలేని పరిస్థితి ఏర్పడింది. తన తల్లి ఆరోగ్యం బాగాలేనప్పుడు ఒకసారి, తర్వాత ముక్కు సర్జరీ జరిగినప్పుడు, భుజానికి సర్జరీ జరిగినప్పుడు, తర్వాత వైద్యులు రెస్ట్ తీసుకోమన్నారని మరోసారి ఇలా పలు దఫాలుగా మంత్రిమండలి సమావేశానికి రాలేదు. మరికొన్ని సందర్భాల్లో వచ్చినా మధ్యలోనే వెళ్లిన ఘటనలు కూడా ఉన్నాయి. సర్జరీ జరిగిన తర్వాత తన చేతికి కట్టుతోనే ఈ మధ్య కాలంలో పార్టీ, తన శాఖాపరమైన కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోలను తన టీమ్ సోషల్ మీడియాలో పోస్టు చేస్తోంది. మొన్న భోగాపురం ప్రారంభోత్సవంలో కూడా పాల్గొన్నారు. ఇన్ని సందర్భాల్లో కట్టుతోనే పాల్గొన్న పవన్ కల్యాణ్ ఇవాళ మంత్రివర్గ సమావేశానికి రాకపోవడంతో ఏదో తేడాగా ఉంది సీనూ అంటున్నారు ప్రత్యర్థులు.ఒకట్రెండు సందర్భాల్లో చంద్రబాబు టీంలోని ఒకరిద్దరి మంత్రులతో పవన్ కల్యాణ్ విభేదించారని ప్రచారంలో ఉంది. మొదట్లోనే హోంశాఖ పని తీరుపై తీవ్ర విమర్శలు చేశారు. ఆమె తన శాఖపై పట్టు సాధించలేదని సుతిమెత్తగా విమర్శలు చేశారు. అప్పట్లో ఆ కామెంట్స్ బాగా వైరల్ అయ్యాయి. సమయం వచ్చినప్పుడల్లా హోంశాఖ తన చేతిలో ఉంటే వైసీపీ వాళ్ల ఆటలు ఇలా సాగనిచ్చేవాడిని కాదంటూ ఆరోపణలు చేశారు. అమరావతి భూసేకరణ విషయంలో మంత్రి నారాయణతో కూడా విభేదించారని టాక్ వచ్చింది. దీనిపై అధికారిక సమాచారం లేకపోయినా, దీనిపై చర్చించిన మంత్రిమండలి భేటీ నుంచే మధ్యలో నడుం నొప్పి ని చెప్పి వెళ్లిపోయారని అంటారు. దీనిపై ఇరు వర్గాల నుంచి ఎలాంటి క్లారిటీ లేదు. రావణ్ విషయంలో కూడా టీడీపీ నేతలు సహకరిస్తున్నారని, బెయిల్ ఇవ్వడంలో కీలక పాత్ర పోషించారని పవన్ నమ్ముతున్నారు. పవన్ ఒత్తిడి కారణంగానే కఠినమైన సెక్షన్లు పెట్టినట్టు ప్రచారంలో సాగుతోంది. ఒకానొక దశలో తన సెక్యూరిటీని కూడా తిరిగి పంపించేందుకు పవన్ రెడీ అయ్యారని ఇదే విషయం డీజీపీకి చెప్పినట్టు వార్తలు వస్తున్నాయి. అందుకే ప్రభుత్వం ఆ విషయంలో అన్ని కేసులు పెట్టాల్సి వచ్చిందని కూడా అంటున్నారు. ఇలా పలు కారణాలతో పవన్, చంద్రబాబు మధ్య విభేదాలు ఉన్నాయని చర్చించుకుంటున్నారు. ఇవాళ జరిగిన సమావేశంలో కూడా అమరావతిలో ఏర్పాటు చేయబోయే విమానాశ్రయం భూముల వ్యవహారంపై చర్చించనున్నారని ప్రచారం జరిగింది. అందుకే పవన్ కల్యాణ్ డుమ్మా కొట్టాడని అంటున్నారు. మంత్రివర్గ సమావేశంలో చర్చల్లో పాల్గొన్న తర్వాత తీసుకున్న నిర్ణయాలపై మినిట్స్ రాస్తారు. వాటిపై అందరు మంత్రులు సంతకాలు చేయాల్సి ఉంటుంది. ఇందులో ఇష్టం లేనివి ఉంటే దాన్ని వ్యతిరేకిస్తూ అక్కడ కామెంట్స్ రాయాల్సి ఉంటుంది. అలా చేస్తే మరింత సంచలనం అవుతుందని అందుకే చంద్రబాబు తీసుకుంటున్న నిర్ణయాలకు ఓకే చెప్పలేక, కాదని అనలేక ఇలా మంత్రివర్గ సమావేశాలకు డుమ్మా కొడుతున్నారని అంటున్నారు.

# ఇక బెజవాడలో మెట్రో అడుగులు



విజయవాడ, : ఏపీ ప్రభుత్వం విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. తాజాగా ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి కీలకమైన భూసేకరణకు తొలి అడుగు పడింది. ఏపీ మెట్రో రైలు కార్పొరేషన్ టీమ్ గన్నవరం ప్రాంతంలో పర్యటించింది. విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టులో ఫేజ్-1 భాగంగా మొదటి కారిడార్ విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్ నుంచి గన్నవరం వరకు ప్లాన్ చేశారు. ఈ రూట్‌లో గన్నవరం దగ్గర నిర్మించాల్సిన మెట్రో స్టేషన్‌ల కోసం 1.35 ఎకరాలను భూమి అవసరం ఉందని గుర్తించారు అధికారులు.గన్నవరంలోనే హెచ్‌సీఎల్ పక్కనే ఎన్టీఆర్ వెటర్నరీ కాలేజీ లైవ్‌స్టాక్ యూనిట్ దగ్గర మొత్తం 61.15 ఎకరాల భూమి ఉంది. దీనిని మెట్రో డిపో నిర్మాణం కోసం సమీకరించాలని నిర్ణయించారు. ఈ భూముల సమీకరణకు సంబంధించి మెట్రోరైలు కార్పొరేషన్ ప్రతినిధులు గన్నవరం తహసీల్దార్, పంచాయతీ రాజ్, ఆర్అండ్‌బీ, ఆర్‌డబ్ల్యూఎస్, ఇతర శాఖల అధికారులు పర్యటించారు. అక్కడ స్థానికంగా భూసేకరణ రైతుల వివరాలు, అక్కడి పరిస్థితులపై నివేదిక సమర్పించాలని రెవెన్యూ శాఖను కోరారు. అలాగే ప్రతిపాదిత భూముల్లో కొలతలు కూడా తీసుకున్నారు.విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్ట్ లో భాగంగా మొదటి దశలో కారిడార్ 1ఏ పండిట్ నెహ్రూ బస్టాండ్ నుంచి గన్నవరం వరకు ఉంది. 1బీ కింద పండిట్ నెహ్రూ బస్టాండ్ నుంచి పెనమలూరు వరకు ప్లాన్ చేశారు. మొత్తం దూరం 38.40 కి.మీ కాగా.. ఈ ప్రాజెక్ట్ అంచనా వ్యయం రూ.11,009 కోట్లుగా ఉంది. భూసేకరణ కోసం రూ.1,152 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారు. రెండో దశలో భాగంగా విజజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్ నుంచి అమరావతి (రిజర్వాయర్ స్టేషన్) దూరం: 27.75 కి.మీ ప్రతిపాదించారు. విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్ట్ తొలిదశలో చేపట్టబోయే కారిడార్ 1ఏ, కారిడార్ 1బీ కింద కృష్ణా, ఎన్టీఆర్ రెండు జిల్లాల పరిధిలో 82.66 ఎకరాల భూమి అవసరమని గుర్తించారు. వీటిలో కృష్ణా జిల్లా పరిధిలో 70.95 ఎకరాలు,

ఎన్టీఆర్ పరిధిలో 11.71 ఎకరాలు సేకరించాలని నిర్ణయించారు.మొదటి దశ కారిడార్ 1ఏ రూట్‌లో పండిట్ నెహ్రూ బస్ స్టేషన్, రైల్వే స్టేషన్ సౌత్ ఉ ఈస్ట్, బీసెంట్ రోడ్, సీతారాంపురం సిగ్నల్, మాచవరం డౌన్, పడవలరేవు, గుణదల, రామవరప్పాడు రింగ్, ప్రసాదం పాడు, ఎనికేపాడు, నిడమానూరు, శ్రీ చైతన్య కాలేజీ,

గూడవల్లి, వేల్పూరు, కేసరపల్లి, గన్నవరం విమానాశ్రయం, గన్నవరం బస్టాండ్ వరకు మెట్రో స్టేషన్లు ప్లాన్ చేశారు. 1బీలో పండిట్ నెహ్రూ బస్ స్టేషన్, విక్టోరియా జూబ్లీ మ్యూజియం, ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం, టిక్కిల్ రోడ్డు, డీవీ మేనర్, బెంజ్ సర్కిల్, ఆటోనగర్ గేట్, అశోక్ నగర్, కృష్ణానగర్, కానూరు సెంటర్, తాడిగడప, పోరంకి, పెనమలూరు మీదుగా ప్లాన్ చేశారు.

# లోకేష్ పొగడ్తల వెనుక కథ ఏంటీ



**విజయవాడ,** : ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ప్రస్తుతం అత్యంత ఆసక్తికరమైన అంశం.. మంత్రి, టీడీపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేష్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌పై కురిపిస్తున్న ప్రశంసల వర్షం. మైక్ దొరికినా, డిజిటల్ వేదికలైనా సరే.. అక్కడ స్పేస్ లేకపోయినా సరే.. స్పేస్ సృష్టించుకుని మరీ పవన్‌పై లోకేష్ ప్రశంసలు కురిపిస్తున్నారు. అయితే, ఈ పరిణామంపై తెలుగుదేశం పార్టీకి చెందిన కొంతమంది సోషల్ మీడియా కార్యకర్తల్లో అంతర్గతంగా తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. సొంత పార్టీ కార్యకర్తలు తమ ఉనికి కోసం పోరాడుతుంటే, నేత మాత్రం మిత్రపక్ష నాయకుడికి ఈ స్థాయిలో ప్రాధాన్యం ఇవ్వడం ఏమిటనే చర్చ నడుస్తోందిఈ అసంతృప్తి వెనుక ప్రధానంగా సోషల్ మీడియా పంచాయతీలు అతిపెద్ద కారణంగా కనిపిస్తున్నాయి. క్షేత్రస్థాయిలో, ముఖ్యంగా డిజిటల్ స్పేస్‌లో టీడీపీ, జనసేన సోషల్ మీడియా సైన్యాల మధ్య నిరంతరం తీవ్రమైన వార్ నడుస్తూనే ఉంటుంది. ఒక పార్టీ పోస్ట్‌లకు మరొక పార్టీ కౌంటర్లు ఇస్తూ, క్రెడిట్ వార్ నడుపుతుంటారు. సహజంగానే టీడీపీ సోషల్ మీడియా విభాగానికి ఆద్యుడు, మార్గదర్శకుడు నారా లోకేష్ అనే భావన శ్రేణుల్లో బలంగా ఉంది. తాము సైబర్ యుద్ధం చేస్తుంటే, తమ నాయకుడే పవన్ కల్యాణ్‌ను అభినందిస్తూ పోస్టులు పెట్టడం, ఆయనను అనవసరంగా హైలైట్ చేస్తున్నారని భావించే కొంతమంది సోషల్ మీడియా శ్రేణులు నిరాశకు గురవుతున్నాయి.అయితే, సోషల్ మీడియా విభేదాలకు విరుద్ధంగా నారా లోకేష్ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. సోషల్ మీడియాలో జరుగుతున్న దాడి, సైబర్ యుద్ధాల వెనుక తన ప్రమేయం లేదని, కూటమి ఐక్యతకు తాను కట్టుబడి ఉన్నానని స్పష్టం చేయడమే లోకేష్ ప్రధాన ఉద్దేశం. పార్టీల మధ్య మైండ్ గేమ్‌లు, శ్రేణుల మధ్య విభేదాలను అణచివేయకపోతే అది ప్రభుత్వ మనుగడకే ప్రమాదకరమని గ్రహించిన లోకేష్, పవన్‌తో ఉన్న వ్యక్తిగత అనుబంధాన్ని, గౌరవాన్ని బహిరంగంగా చాటుకోవడం ద్వారా గ్రౌండ్ లెవల్‌లోని సోషల్ మీడియా సైనికులకు ఒక పరోక్ష హెచ్చరిక సగటు సందేశంగా పంపుతున్నారు.రాజకీయాల్లో పొత్తులను సుదీర్ఘకాలం నడపడం, భాగస్వామ్య పక్షాల మధ్య ఎలాంటి మిస్ అండర్‌స్టాండింగ్స్ రాకుండా చూసుకోవడం కత్తిమీద సాము వంటిదే. గత అనుభవాలతో చిన్నపాటి కమ్యూనికేషన్ గ్యాప్ కూడా ప్రత్యర్థి పార్టీ అయిన వైఎస్సార్‌సీపీకి రాజకీయంగా లాభిస్తుందనేది కూటమి పెద్దల వ్యూహం. చంద్రబాబు నాయుడు అరెస్ట్ అయిన సమయంలో పవన్ కల్యాణ్ చూపించిన చొరవ, ధైర్యాన్ని లోకేష్ తరచూ గుర్తుచేసుకుంటూ కృతజ్ఞతా భావాన్ని ప్రదర్శిస్తున్నారు. ఇది కేవలం రాజకీయ పొగడ్త మాత్రమే కాకుండా, విశ్వసనీయతను కాపాడుకునే ప్రక్రియ. మరో కీలకమైన అంశం ఏమిటంటే, కూటమి ప్రభుత్వంలో పవన్ కల్యాణ్ ఇమేజ్ అత్యంత ప్రాధాన్యమైనవి. చంద్రబాబు తర్వాత టీడీపీకి లోకేష్ భావి నాయకుడిగా ఎదిగే క్రమంలో.. జనసేనానితో సత్సంబంధాలు కాపాడుకోవడం భవిష్యత్ రాజకీయ స్థిరత్వానికి చాలా అవసరం. టీడీపీ కార్యకర్తలను, సోషల్ మీడియా యోధులను ఎంతమాత్రం విస్మరించకుండానే, పవన్ కళ్యాణ్ గౌరవానికి ఎక్కడా భంగం వాటిల్లకుండా లోకేష్ అడుగులు వేస్తున్నారు. శ్రేణుల మధ్య పోటీ తత్వం సహజమే అయినా, కూటమి ధర్మాన్ని నిలబెట్టుకోవడమే ప్రాథమిక లక్ష్యమని చాటడం ఇందులో అంతర్లీన వ్యూహం.నారా లోకేష్ అనుసరిస్తున్న ఈ పొగడ్తల వ్యూహం కేవలం వ్యక్తిగత అభిమానం కాక, ఒక దీర్ఘకాలిక రాజకీయ వ్యూహంగా కనిపిస్తోంది. సోషల్ మీడియాలో జరుగుతున్న చిన్నచిన్న పంచాయతీలను పక్కన పెట్టి, కూటమి బంధాన్ని మరింత బలోపేతం చేయడమే ఏపీ ప్రభుత్వ స్థిరత్వానికి మూలస్తంభమని లోకేష్ స్పష్టం చేస్తున్నారు. కార్యకర్తల అసంతృప్తి తాత్కాలికమే అయినా, కూటమి మైత్రి నిలబడితేనే అధికారం సుస్థిరంగా ఉంటుందనే సందేశాన్ని ఆయన డిజిటల్ .రాజకీయ వేదికల ద్వారా సమర్థవంతంగా అందిస్తున్నారని అనుకోవచ్చు.

# కేసుల్లో నేతలు... కిం కర్తవ్యం



విజయవాడ, : ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లు, మాజీ మంత్రులు, కీలక నేతలు వరుసగా క్రిమినల్ కేసుల్లో ఇరుక్కుని ముందస్తు బెయిళ్ల కోసం హైకోర్టు మెట్లు ఎక్కడం లేదా అజ్ఞాతంలోకి వెళ్లడం ఇప్పుడు అత్యంత చర్చనీయాంశంగా మారింది. మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం భూకబ్జా, డెత్ సర్టిఫికెట్ల ఫోర్జరీ కేసుల విచారణ నెదుర్కొనడం, గుంటూరు మాజీ ఎమ్మెల్యే ముస్తఫా కిడ్నాప్ వివాదంలో చిక్కుకోవడం, మహిళా ఎస్ఐపై దౌర్జన్యం ఆరోపణలతో ఆముదాలవలస ఇన్‌ఛార్జ్ చింతాడ రవికుమార్ అజ్ఞాతంలోకి వెళ్లడం వంటి వరుస ఘటనలు విపక్షాన్ని తీవ్ర ఆత్మరక్షణలో పడేశాయి.ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి అరెస్టు అయ్యారు. ఆర్కే రోజా, కైలే అనిల్ కుమార్, విశ్వేశ్వర్ రెడ్డి వంటి కీలక నాయకులు సైతం రకరకాల క్రిమినల్ కేసులు, అరెస్టు భయంతో కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతీకార రాజకీయాలకు పాల్పడుతోందని, వైఎస్సార్‌సీపీ నేతలను భయాందోళనకు గురిచేసేందుకే పోలీసులు, యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తూ అబద్ధపు కేసులు బనాయిస్తున్నారని పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శిస్తున్నారు. అయితే, ప్రస్తుతం వెలుగులోకి వస్తున్న కేసులు ఎక్కువగా రాజకీయాలకు సంబంధం లేనివి. భూక్రమబద్ధీకరణ పత్రాల ఫోర్జరీ, బ్రతికి ఉన్న వ్యక్తిని చనిపోయినట్లు చూపించడం, సివిల్ తగాదాల్లో అపహరణలు , ఆన్-డ్యూటీ మహిళా పోలీసులపై భౌతిక దౌర్జన్యాలు వంటి తీవ్రమైన నాన్-బెయిలబుల్ క్రిమినల్ కేసులు .గత ఐదేళ్ల పాలనలో నియోజకవర్గాల్లో తిరుగులేని ఆధిపత్యం చెలాయించిన నాయకులు, ప్రభుత్వం మారిన తర్వాత కూడా తమ పాత ధోరణినే కొనసాగించడం. స్థానిక అధికార యంత్రాంగంపై భౌతిక దాడికి దిగడం లేదా చట్టవ్యతిరేక భూ లావాదేవీలలో భాగస్వాములు కావడం ద్వారా స్వయంగా కూటమి ప్రభుత్వానికి లీగల్ ఆధారాలను అందించి ఉచ్చులో చిక్కుకుంటున్నారన్న అభిప్రాయం వినిపిస్తోంది. అదే సమయంలో సానుభూతి కోసం వైఎస్సార్‌సీపీ ఎంచుకున్న వ్యూహాత్మక రాజకీయ బాధితులుగా నిలిచే స్ట్రాటజీ కూడా కావొచ్చని భావిస్తున్నారు.




Printed, Published, and Owned by KOKKU RAVI KUMAR Editor: KOKKU RAVI KUMAR, Praja Galam Telugu Daily, C/O: Lazaras, Flat No: 206, 2nd Floor, Produturi Apartment, Road No: 11, Gangasthan Phase-2, Goopanpally, PO:Nizamabad Rs, DIST: Nizamabad, Telanagana-503003. Printed at: Swetha Offset printers, H. No: 2-10-91 & 92, Weekly Bazar, Boi gally, Nizamabad, Telanagan-503001 Email: info.krknews.ravi@gmail.com